ఈ ప్రపంచమందు వైజ్ఞానికంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక పరిణామము జరుగుతున్నాయి. కాని మానసిక పరిణామము లేకుండా ఎన్ని పరివర్తనలు జరిగినప్పటికి యిది లోకక్షేమాన్ని సాధ్యపడదు. మానసిక పరివర్తన, ఆధ్యాత్మిక పరివర్తన యీనాడు జగత్తుకు అత్యవసరము. సమస్త రంగములు కూడా మానసిక పరివర్తనపైనే ఆధారపడి వుంటున్నది. మనస్సు పరివర్తన లేకుండా ఏరంగమునందైనా మన విజయాన్ని సాధించలేము. మనము ఆధ్యాత్మికముగా, వైజ్ఞానికంగా ఎన్నియో విధములైన అద్భుతమైన గ్రంథములను మనం పఠిస్తున్నాం. కాని గ్రంథపరిచయము మనకు అనుకున్నంత పరిణామము చేకూర్చటం లేదు. ఈ గ్రంథపరిచయము ఆత్మజ్ఞానము నందించటం లేదు. కేవలం భౌతికంగా లౌకికంగా మాత్రమే మానవుని పండితుని గావిస్తున్నది. గ్రంథములు చదివినంత మాత్రమున చాలదు. చదివిన విషయములను ఆచరణలో పెట్టుటకు తగిన కృషి చేయాలి.

చదివిన విషయములను ఆచరణలో పెట్టినప్పుడే ఒకవిధమైన అనుభూతి ఆనందము కలిగిస్తుంది. మహనీయులు పరమ భక్తులైన వారిని చూచి ఎంతయో జ్ఞానోపదేశము చేయుటకై ఉవ్విళ్లూరుతుంటారు. చిన్న ఉదాహరణము. దూడను చూచిన తక్షణమే ఆవు చేపు చేస్తుంది. ఆ పాలను త్రాగే అధికారము దూడకు వున్నదా లేదా అనే విషయాన్ని విచారించాలి. ఆ పాలను త్రాగే అధికారము దూడకు ఎప్పుడు వస్తుంది? ఆ తల్లి బిడ్డగా వుంటే ఆ దూడకు తల్లిపాలు త్రాగే అధికారము వస్తుంది. వేరే బిడ్డగా వుంటే యీ తల్లి పాలను త్రాగటానికి యేమాత్రము అధికారము లేదు. అదే విధముగనే సాధకుని చూచినప్పుడు మహనీయులు వారికి జ్ఞానోపదేశము చేయాలని చాలా ఆశగా వుంటారు. కాని ఆ వుపదేశము పొందే అధికారము ఎప్పుడు లభిస్తుంది? ఆ ఆత్మజ్ఞానముపైన అభిమానము, ఉపదేశము చేసే గురువుపైన ప్రీతి రెండూ చేరినప్పుడే యీ ఆత్మజ్ఞానము నందుకొనే అధికారము లభిస్తుంది. కనుక మొట్టమొదట మనం అధికారులము కావాలి. ఆ అధికారమును మనము సాధించినప్పుడే యీ ఆత్మజ్ఞానము కూడను మనకు లభిస్తుంది. ఆత్మజ్ఞానమనేది సులభంగా గ్రంథములచేతగాని పెద్దల యొక్క ఉపదేశములచేత గాని లభ్యమయ్యేది కాదు. ఎన్ని కష్టములకైనా, ఎన్ని నష్టములకైనా, ఎన్ని బాధలకైనా సహించి ఎదుర్కొనే ధైర్యము, విశ్వాసము వ్యక్తిలో అభివృద్ధి కావాలి. సాధన ఎప్పుడు ప్రారంభమవుతుంది? కర్మచేత సాధన ప్రారంభమవుతుంది. భక్తి చేత వికసిస్తుంది. జ్ఞానము చేత పరిపక్వము పొందుతుంది. కర్మ భక్తి జ్ఞానములు మూడు తరగతులుగా వుంటున్నది. ఇవి యీ మూడు వేరు వేరు కాదు.

బాల్యము, యవ్వనము, వార్ధక్యము అని మూడు స్థాయిలుగా మానవునికి ఎట్లా వుంటున్నాయో అదే విధముగా

కర్మ, ఉపాసన, జ్ఞానమనే మూడు స్థాయిలలో వుంటున్నాది. మన యొక్క వేదన పోవాలంటే సాధన ... ఈ సాధన ద్వారా మనకు మోదము ఏర్పడుతుంది. ఈ మోదము చేతనే ప్రమోదము మనకు లభ్యము ... ఈ మోద ప్రమోదములను మనం పొందవలెనంటె భేద విభేదములను మనం ధ్వంసం చేయాలి. ... భేదములు దూరము చేసినప్పుడే మోదప్రమోదములు అందుకునే అధికారము మనకు లభ్యము ... ఇతే మనకు జన్మ జన్మాంతములనుండి వెంటాడే మమత్వము మనలను వేధిస్తున్నది. ఈ మమ ... చేతనే అహంకారము అభివృద్ధి అవుతున్నది. ఈ అహంకారము నిర్మూలనము కావలెనన్న మమకారమును ... కోవాలి. ఈ అహంకారము వుండినంత వరకు మానవుడు ఆత్మజ్ఞానమును పొందలేడు. ఈ అహంకారము కేవల ... మమకారము చేతనే అభివృద్ధి పొందుతున్నాది. మమత్వము వుండవలసినదే. ఆ మమత్వము ఎలాంటి మమ ... గా వుండాలి. దైవత్వము పైన మమత్వం పెంచుకోవాలి. అందరియందు కూడా దైవత్వము వున్నదన్న విష ... విశ్వసించాలి. 'ఏకోవశి సర్వభూతాంతరాత్మ' అనే భావాన్ని విశ్వసించాలి. 'ఏకం సత్ విప్రా బహుధా వదం ... సత్యాన్ని విశ్వసించాలి. 'ఏకోహం బహుశ్యాం' అనే విషయమును కూడను విశ్వసించాలి. ఈ విశ్వాసము మ ... అభివృద్ధి అయినప్పుడే ఈ మానవత్వము దైవత్వముగా మారుతుంది.

ఈ అహంకారము నిర్మూలము కావాలంటే సేవలో మనం పాల్గొనాలి. అదే నిన్న చెప్పాను. ... is the way to Love God? The best way to Love God is to Love all and serve all . ... ప్రేమించాలి. అందరిని సేవించాలి. ఒకానొక సమయంలో అన్నమాచార్యుడు చెప్పాడు 'గంగ తీర్థము తెచ్చి ... పూజ చేతమంటే, గంగలోని చేపకప్పలు ఎంగిలంటున్నాయి అంగా ఏమి సేతురా!' అన్నాడు. పూ విరి ... తేటుకుపోయి అంగటికి పూజ చేస్తున్నావా అని అంటున్నాయి ఏమి చేయ్యాలి. ఈ విధంగా మనము ప్రతివస్తు ... పరిశీలన చేస్తే దోషమయమైనవే. ఏదృష్టితో చూచినప్పటికి దోష భూయిష్టముగా వుంటాయి. భిన్న ... తో చూచినప్పుడే యిది దోష దృష్టిగా వుంటున్నాది. A man with a duel mind is half dead. ... దృష్టితో కాక ఏకదృష్టితో చూచినప్పుడు అంతా దైవత్వమే. మరి తదుపరి యోచన చేశాడు అన్నమాచా ... ర్యుడు. ఈ భేదముగానీ, మోదముగానీ, ప్రమోదముగానీ ఏవిధముగా లభ్యము వుతున్నది.? మానవుని యొక్క సం ... కల్పమే దీనికి మూల కారణము. అప్పుడే చెప్పాడు 'ఎంతమాత్రమున ఎవ్వరు తలచిన అంతమాత్రమే నీవు' ... ఎట్లా అనుకుంటే అట్లా కనుపిస్తాడు. no అనుకుంటే no గా కనుపిస్తాడు. కనుకనే no, yes అని మన వా ... సాయి సర్వము yes yes. మన భావముల యొక్క భేదము చే ఈ మోదప్రమోదములు గాకించి ... విభేదములు పెంచుతూ వున్నాయి. చాతక పక్షిని మీరు చూచి వుంటారు. కావలసినంత జలము భూమి ... వుంటుంది. కానీ ఆ జలమును నేమాత్రము ఆశించదు. ఈ వర్ష బిందువులను మాత్రమే తాను ఆరగించి ఆనందించదలానికి ప్రయత్నిస్తుంది. కానీ భయంకరమైన ఉరుములు మెరుపులు కుంభవర్షము కురుస్తూవుంటా

ది - వాటిని లెక్క చేయకుండా తాను ఆ వేదన లోపల ఆ బిందువును గ్రోలే నిమిత్తమై అందులో ప్రవేశిస్తూ వుంటుంది - ఇది సాధకులకు చకోరి ఉపదేశముగా ఇస్తున్నది. 'పిచ్చివాడా! నీవు లక్ష్యమును సాధించాలనుకుంటే లోకము యొక్క నిందలుగానీ, నిష్ఠూరములుగానీ కష్టములుగానీ బాధలుగానీ లెక్క చేయవు. నిజముగా లక్ష్యము నీయందు ధృఢముగా వుంటుంటే ఏమాత్రము లెక్క చేయవు. ఈ అన్నింటిని ఎదుర్కొని దానిని నీవు అనుభవించు' అని చాతకపక్షి చకోరి ఉపదేశము నందిస్తున్నది.

ఒక్కొక్క వస్తువు కూడను, ఒక్కొక్క ప్రాణి కూడను మానవునికి ఉన్నత స్థానము పొందే నిమిత్తమై ఉపదేశము చేస్తూనే వున్నాయి. వృక్షములు చూడండి. ఎండ వానలు భరించుకొని అందరికి నీడనిస్తున్నాయి. పండ్లు చూస్తామా అంటే అనేకరకములైన బాధలు తాను సహించుకొని మానవునికి వుపయోగకరమైన రూపాన్ని ధరిస్తూ వున్నాయి. ఇంక పక్షులు చూస్తామా అంటే ఓ వెర్రి మానవుడా! జానెడు పొట్ట నింపుకొనుటకై ఇన్ని రకములైన బాధలు నీవు ఎందుకు అనుభవిస్తున్నావు. వ్యవసాయము చేస్తున్నావు. యింకా అనేకరకములైన కర్మలాచరిస్తున్నావు. పంటలు పండించుకొని నీ పొట్టను నీవు పోషించుకుంటున్నావు. నేను వ్యాపారము చేయటం లేదు. వ్యవసాయము చేయటం లేదు. మాకు రెక్కలు యిచ్చాడు ముక్కులు యిచ్చాడు. రెక్కలాడితే ముక్కులాడుతాయి. ముక్కులాడితే రెక్కలాడుతాయి. కనుక మేము ఆ పూటకు ఆ పూటకు తెచ్చుకొని ఆనందముగా భుజించి ప్రశాంతముగా జీవిస్తున్నాము. ఈ విధంగా పొట్ట నిమిత్తమై నీవు హింసలు పడనక్కర లేదు. నీకు రెండు చేతులిచ్చాడు ఒక్క పొట్ట నిచ్చాడు. రెండు చేతులతో నీవు పని చేస్తే ఒక్క పొట్ట నింపుకో లేవా? నీవు రెండు చేతులు నిండుగ పని చేయటం లేదు. కనుకనే నీ పొట్ట ఎండుతున్నది. duty చేయి. నీ కర్మను నీవు ఆచరించు. అది నీ కర్తవ్యము. ఇది మన కర్తవ్యముగా భావించి కర్మలో మనము ప్రవేశించాలి. మీరు పిల్లలు. విద్యానిమిత్తమై యిక్కడకు వచ్చారు. ఆ వచ్చిన పని లోపల మనము సరియైన లక్ష్యమును పెట్టి దాన్ని సాధించే కొంట్లో మనము వున్నామా లేదా అనే దాన్ని ప్రతి నిత్యము మీరు ప్రశ్నించుకోవాలి.

మన తల్లిదండ్రులు మన నిమిత్తమై ఎన్నియో శ్రమలకోర్చి మనలను పోషిస్తున్నారు. కనుక అటువంటి తల్లిదండ్రుల తృప్తిని మీ ఆత్మ తృప్తిని మొట్టమొదలు లక్ష్యము నందుంచుకోవాలి. అప్పుడే దైవం కూడను తృప్తి నొందుతాడు. అందరూ దైవ బిడ్డలుగా భావించాలి. అందరూ కలిసి మెలిసి పెరగాలి. ఆ ఒక్కటియే చెప్పేది. purity అనేది తెల్లని thread. ఈ white thread ఏకంగా వుంటే బలం వుండదు. ఒక్క thread గా వుంటే రెండు వేళ్ళతో త్రుంచి వేయవచ్చు. కానీ అలాంటి పవిత్రమైన threads అనేకంగా చేరినప్పుడు ఎంత బలమేర్పడుతుంది చూడండి. ఆ purity unity గా వుండటం వలన ఎంత divinity గా మారుతుంది. అందువలనే 'కలసి వుంటే నిలచి వుంటాం. చీలిపోతే కూలి పోతాం'. మనము చీలిపోటానికి యేమాత్రము ప్రయత్నించ కూడదు. కూలిపోవటమే కాదు రాలిపోవటమే. రాలిపోవటమే కాదు కాలిపోతాము

unity ని మనం అభివృద్ధి పరచుకోవాలి. ఆ unity ని ఐక్యత చేర్చుకోవాలి. purity తో ఏకం కావాలి. I and you are we. we and we are one. అదే unity. అప్పుడే ఆనందము. చెప్పారు ఆల స్వామి. BABA అని B-being అదే సత్. A-Awareness చిత్. B-bliss. ఈ మూడూ చేరితే ఆత్మ. Being Awareness Bliss Atma అంతేకాదు. A, B, C లను ఇలాంటి చెప్పారు. స్వామి చెప్పారు Always be careful అని. అంతేకాదు. దీనికి ఇంకొక అర్థము వుంది. Avoid bad company. అది ABC. Be careful and avoid bad company. ఈ రెండింటిని మీరు develop చేసుకుంటే మీరెంతైనా ఉన్నత స్థాయిని పొందుతారు. Avoid bad company అని ఎందుకోసం చెప్పారు? ఎలాంటి company యో అలాంటి వారుగా మనం తయారైపోతాం. Tell me your company I shall tell you what you are. మీరు మంచి సంఘములతో కూడినప్పుడు మీరు మంచి వారుగా రూపొందుతారు. మీరు చెడ్డ సంఘముతో కూడినప్పుడు మీరు చెడ్డవారుగా రూపొందుతారు. చెప్పనక్కరలేదు. మన మంచి చెడ్డలు మన ముఖమే నిరూపిస్తూ వుంటుంది. ఎంత దాచుకున్నా నీలోని తప్పులు నీ ముఖములో నిరూపిస్తాయి. ముఖము ఒక గ్రామఫోను ప్లేటు వంటిది. చూశారా! గ్రామఫోను ప్లేటులో వున్నది వినిపిస్తుందిగాని కనుపించదు. మానవుని మనస్సులో వుండేవి వినిపించవుగాని కనుపిస్తాయి. ఎందుకంటే నీ ముఖమే నీకు నిరూపిస్తుంది. మన ముఖము ఒక గైడ్ పోస్టు వంటిది. face is the index of the mind. మన ముఖమంతా అగుణములను బట్టి నిరూపిస్తూ వుంటుంది. Tape record వినిపిస్తుంది కనుపించదు. మన ముఖము కనుపిస్తుంది గాని వినిపించదు. ఎవరైనా చూచినప్పుడు మీరు ఒకరకంగా వున్నారే ఏమి విచారంగా వున్నారని అడుగుతాం. ఇతను చెప్పాడా లేదు ముఖమే చెబుతున్నది. ఏ ఈనాడు చాలా ఆనందంగా వున్నావే అంటారు. అంటే ఆనందము ముఖమే చెబుతున్నది. కాబట్టి ప్రతి ఒక్కదానికి reflection of the innerbeing లోపలవున్న దాని యొక్క reflection reaction మన ముఖములో చూపిస్తుంది. ప్రతిమానవుడు కూడను ఎవరూ చూడలేదు ఎవరు చూడలేము అని అనుకుంటారు. అది చాలా పొరపాటు. నిప్పుకోడి సంగతి మీకు తెలుసా! దాని ముక్కు చాలా పొడవుగా వుంటుంది. చాలా ఎత్తుగా వుంటుంది. చాలా పెద్ద దేహము. కానీ hunter ని చూచేటప్పటికి, ఎడారిలో తిరుగుతుంది, ముక్కు ఇసుకలో పెట్టుకుంటుంది. అప్పుడు తనకెవ్వరూ కనుపించరు. నిప్పుకోడి అనుకుంటుంది నన్నెవరూ చూడలేదని. నాకెవ్వరూ కనుపించలేదు కాబట్టి నన్నెవ్వరూ చూడలేదని. కానీ ఇంత పెద్ద దేహము hunter కి కనుపిస్తున్నది. ఒక్క తూటి దాన్ని చంపేస్తాడు.

(4)

అదే విధంగా పిల్లలు ఈనాడు ఎవరూ చూడని ప్రదేశంలో తప్పు చేస్తున్నామని అనుకుంటారు. వారికంటికి ఎవరూ కనుపించలేదు కనుక నన్ను చూడలేదు అనుకుంటాడు. కానీ అన్నింటిని

చూసేవాడు ఒకడున్నాడు. అతనికి కనుపించకుండా వుండటానికి వీలులేదు. అతను కాదంటాడు. కనుక నేను
కనుపించకుండా వుండినంత మాత్రమున ఎవరూ మనలను చూడలేదనుకోటం పొరపాటు. అందరిని
చూసేవాడు ఒకడున్నాడనే సత్యాన్ని గుర్తించాలి. కనుక ఎవ్వడుగాని తప్పు చేయకుండా సాధ్యమైనంతవరకు
మంచి చేయటానికి తగిన కృషి చెయ్యాలి. ఇది యీనాటి పిల్లల యొక్క ప్రధాన కర్తవ్యము. ఆ విధమైన
purity లో మీరు వుండినప్పుడు divinity మీలోనే వుంటుంది. మీరు divinity ని మీరు వెతకన
క్కరలేదు. అక్కడనే ఉద్భవిస్తుంది. ఒక కాయ వుంది. కాయ వగరుగా వుంటుంది. కొంతకాలమయ్యే
సరికి పులుపుగా అవుతుంది. ఇంకా కొంతకాలమయ్యేటప్పటికి పులుపు తీపు రెండూ చేరుతుంది.
పూర్తి ఫలమైనప్పుడు మాధుర్యము వస్తుంది. ఆ మాధుర్యము ఎక్కడనుండి వచ్చింది. ఈ వగరునుంచే
వచ్చింది. వగరే పులుపుగా మారి. పులుపు తిరిగి పులుపు-తీపిగా మారి అందులోనుంచి పులుపును వేరు
చేసి అన్నింటిని తీపిగా మార్చుకుంటుంది. కనుక మనం పవిత్రమైన స్థితికి వచ్చినప్పుడు మాధుర్యము
ఎక్కడనుంచో రాదు. యీ అపవిత్రం నుంచే మాధుర్యము వస్తుంది. దారులు కొట్టి దొంగగా వుండే రత్నా
కరుడు సర్వులను ఆనందింపచేసే రామాయణమునకు మూలకారకుడయ్యాడు. శోకాన్ని అందించిన వాల్మీ
కి శ్లోకాన్ని అందించి శోకాన్ని నివారణ చేశాడు. దీనికి కారణం ఏమిటి!. అతను చేసిన పాపకృత్యములే
శోకానికి కారణం. ఆ శోకాన్ని దూరం చేసుకొని పుణ్యకార్యములో ప్రవేశించటం వలనే శ్లోక కర్తగా మారి
సర్వుల శోకాన్ని నివారణ చేశాడు. ఐతే మనం శ్లోకం చెప్పినంత మాత్రమున శోకము నివారణ కాదు.
ఆ శ్లోకము యొక్క అంతరార్థమును మనం ఆచరణలో పెట్టాలి. అప్పుడే శోకనివారణ జరుగుతుంది.
పిల్లలు పవిత్ర హృదయులై, పరిశుద్ధ భావులై, పరమాత్మ తత్త్వములో పరిపూర్ణ విశ్వాసము వుంచుకొని
పవిత్ర కర్మలాచరించండి-

1990 ఫిబ్రవరి 2వతేదీ శుక్రవారం త్రయీబృందావనంలో భగవాన్ బాబావారిచ్చిన దివ్యోపన్యాసం.